RNI - APTEL/2013/48347

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్

EDITOR
S. NAGESWARAO (Jeevan)

REAL CHRISTIAN FAMILY

Beside Latha Hospital, C/o Heaven Way Bible House, Old Gajuwaka ,Visakhapatnam-26, A.P. Cell:9396235152

Published from VISAKHAPATNAM | సంపుటి:3 సంచిక:06 | ఎడిటర్ : ఎస్. నాగేశ్వరరావు(జీవన్) | 2015 జూన్ | పేజీలు : 8 ₹ : 10/-

RCF ద్వారా
బెస్ట్ విష్షెస్
మీ కుటుంబికులకు
స్నేహితులకు,
శ్రేయోభిలాషులకు
పుట్టిన రోజు,
పెండ్లిరోజు వార్షికోత్సవం,
పదవీ విరమణ, విదేశీయానం
ఇంకా ఇతర శుభాకాంక్షలు
తెలియజేయుటకు
సంప్రదించండి :
సెల్: 9396235152.

"...Years will be added to your life."
- Proverbs 9:11
Happy Birthday
From
R.C.F. STAFF,
CHURCH MEMBERS,
YOUNG REVIVALS,
HOME CHILDREN &
FRIENDS
Pas. Jeevan
Editor
July-2

'జన' సంద్రమైన A.K.C

డాక్టర్ ఎడ్వర్డ్ విలియమ్స్ గారు
పాస్టర్. టి.జెఫన్యా శాస్త్రి గారు

విశాఖపట్నం, న్యూస్‌లింక్:- A.K.C. అనే ఈ ప్రాంతము విశాఖపట్టణములో మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక భాగములో మరుగైయున్న ఒక ప్రాంతము. ఆ ప్రాంతములో వేల ప్రజలు నివాసముంటున్నారు. దేవుడు నశించి పోతున్న వారిని ప్రేమించి రక్షణలోనికి నడిపించ డానికి ఒక దీన సేవకుడు పాస్టర్ జీవన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. 2009 జూన్ 14న సింధియా న్యూకాలని నందు శూన్యములో అప్పటికి ఒక్క విశ్వాసి కూడా లేకపోయినా - విశ్వాసము తో పరిచర్య ప్రారంభించారు. విశ్వాసమునకు కర్తయైన దేవుడు అద్భుతముగా మొదట ప్రారంభించిన ఇల్లు ప్రజలతో నింపబడగా, మరో విశాల గృహములోనికి మార్చగా ఆ ఇల్లు కూడా విశ్వాసులతో నింపబడింది. అదే సమయములో నేవల్ డాక్‌యార్డ్ వారు పలుమార్లు చెకింగ్‌కి వచ్చి వెంటనే ఆ గృహమును ఖాళీ చేయాలని ఆజ్ఞాపించారు.

- మిగిలినది 3 వ పేజీలో...

హుదూద్ తుఫాన్ కి నష్టపోయి

196రో॥ × 24గం॥
మొత్తం = 4704 గం॥

అయినా ఇంతవరకు ఏ సహాయం పొందని క్రైస్తవ సంఘాలు

- వివరాలు 3 వ పేజీలో...

ఈ నెల పుట్టినరోజు, పెండ్లిరోజు జరుపుకుంటున్న వారికి
ఈ నెల వాగ్దానం
"మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి మీకు దొరుకును."
- యోహాను 16 : 24

33 మందిని బాప్తీస్మమునకు సిద్ధపరచిన మన ఎడిటర్ గారి రక్షణ సందేశం

1. సభలో మాట్లాడుతున్న ఎడిటర్.
2. బాప్తీస్మమునకు సిద్ధపడిన ఆయా యవ్వనులు.
3. సభకు హాజరైన వారిలో ఒక భాగం.
4. సేవకుని గురించి విని, కౌన్సిలింగ్ కొరకు భద్రాచలం నుంచి విచ్చేసిన అన్యుడైన యవ్వనుడు.
5. సభలు నిర్వహించిన కన్వీనర్ పాస్టర్. సుకుమార్.

దార్లపూడి, న్యూస్‌లింక్ :- దార్లపూడి అనే ప్రాంతములో హోలీ నజరీన్ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ సుకుమార్ గారు "యంగ్ గాస్పల్ రివైవల్స్" మరియు సంఘ సభ్యులు **మే 27,28 తేదీలలో "రక్షణ సువార్త సభలు"** నిర్వహించి మన ఎడిటర్ జీవన్ గారిని వాక్య సందేశకులుగా ఆహ్వానించారు. ఆ సభలలో 27వ తేది రాత్రి అద్భుతమైన సువార్తను అందించారు. వాక్యభాగములో 4గురు వ్యక్తులను పరిచయం చేసారు. యుద్ధవీరునిగా అలెగ్జాండర్‌ను, మహారాజు గా దావీదును, బాల్యములోనే దైవ దర్శనము పొందినవానిగా సొలోమోను ను పరిచయం చేసి వారిలో ప్రత్యేకతలు, బలహీనతలు చెప్పి వారు గొప్పవారైనా గాని, వారందరికంటే సర్వమానవాళి కొరకు జన్మించి, మరణించి తిరిగి లేచిన యేసుక్రీస్తు ఒక్కడే గొప్పవాడని, రక్షకుడు, విమోచకుడని చెప్పి ప్రజలను ఆలోచింప జేసి, వాక్యము ద్వారా బలపరిచారు.

... ఆశక్తికరమైన సంగతులు 3వ పేజీలో...

లోపలి పేజీల్లో...

మాట వినకపోతే - 2లో
దారిద్ర్యము 3 లో...
'స్నేరు' కట్టిన కుటుంబం -4లో
పరిశుద్ధ గ్రంథములో ప్రత్యేక లక్షణములు కలిగిన ...... -6లో

'యవ్వన' ఉజ్జీవం
Young Revive
కావాలా యువత.!

WANTED కావలెను
వార్డెన్, ఆయాలు, ఆటో డ్రైవర్.
సేవా సమర్పణ గలవారై మరియు క్రైస్తవులై యుండవలెను.
హెవెన్‌వే బైబిల్ హౌస్ నందు పనిచేయుటకు నమ్మకమైనవారు కావలెను. అర్హత : 10వ తరగతి ఆపై చదివి ఉండవలెను.
వివరములకు : 9542786220, 7842207418.

హలో! గత సెలవుల్లో ఎంతమందికి సువార్త చెప్పావు? చర్చ్‌కి నడిపించావు?

హాయ్ పిల్లలూ! ఎలా ఉన్నారు?. వర్షాకాలము ప్రారంభమైంది కదా. జాగ్రత్తగా ఉంటున్నారా? వర్షములో ఎక్కువగా

మాట
వినకపోతే!
ఏమౌతాదో!
తెలుసా?

తిరగకండి, ఆడకండి. ఒకవేళ అత్యవసరమై వెళ్లాల్సి వస్తే గొడుగు వంటివి వేసుకొని వెళ్ళండి. ఎందుకంటే వర్షాల్లో ఎక్కువగా తిరిగితే జ్వరం, తలనొప్పి వంటి ఇంకా లేనిపోని రోగాలెన్నో వచ్చే అవకాశాలు వున్నాయి. ఇప్పటికే చాలా మంది తెలియక తిరిగేసి రోగాలతో బాధపడుతున్నారు. వారి వలె మీరు మీ తల్లిదండ్రులు చెప్పింది చేయడం మానేస్తే మీరు అలాగే రోగాల పాలు అవుతారు. అలా అల్లరి చేసి మీ తల్లిదండ్రుల మాట వినకపోతే మీకు ఏమి **“జరుగుతుందో తెలుసా?”**.

“విననొల్లని ప్రజలకు శ్రమ” అనే వాక్యము చదివారా. ఇశ్రాయేలు ప్రజలు దేవుని మాట వినకపోయినందున 4 సం॥రాల్లో పూర్తి చేయాల్సిన ప్రయాణాన్ని 40సం॥రాలు అరణ్యములో నడవాల్సి వచ్చింది. అయితే పిల్లలు మరి మీరు కూడా కొన్నిసార్లు, దేవుని మాట, తల్లిదండ్రుల మాట వినకపోయినందున దేవుని కోపానికి పాత్రులై లేనిపోని కష్టాలు, బాధలు, రోగాలు తెచ్చుకుంటారు. నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తల్లిని తండ్రిని సన్మానించుము. **ద్వితీ॥ 28:1.** లేకపోతే ఏమౌతుంది?. తల్లిదండ్రుల మాట వినలేని వాని కన్నులు లోయకాకులు పీక్కొని తింటాయట.

తల్లిదండ్రుల మాట వినలేని వారి యొక్క దీపము అంటే ప్రాణము కారు చీకటిలో ఆరిపోతుంది. అనగా దిక్కుమాలిన చావు చస్తావట.

హాయ్! పిల్లలూ, ఇంకా ఇలాంటి వాక్యాలు ఎన్నో బైబిల్‌లో ఉన్నాయి తెలుసా? అన్నీ ఒకేసారి చెప్పేస్తే నీవు తట్టుకోలేవు. కనుక పైన చెప్పబడినట్లు కోరుకొని కష్టాలు తెచ్చుకోకుండా, ప్రాణాలు పోగొట్టుకొని నరకానికి పోకుండా ఇకనైనా **“బలులు అర్పించుట కంటే మాట వినుట శ్రేష్టము”** అన్నట్లు మీ తల్లిదండ్రుల ఆత్మీయ తల్లిదండ్రుల మాట విని దైవాశీర్వాదములు పొందగలరని మన దేవుడు. అలాగే నేను కూడా ఆశపడుచున్నాము.

“నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని నేడు నేను నీకు ఆజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలన్నిటిని అనుసరించి నడుచుకొనినయెడల నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటె నిన్ను హెచ్చించును.” - ద్వితీ॥ 28:1,2

- మీ **జయక్క**

జూన్ యూదుల క్యాలెండర్

అ. రెండవ దినము - పెంతెకొస్తు పండుగ విందు దినము. - లేవీ॥ 23:15-21
ఆ. ఇరువది రెండవ దినము - యరొబాము క్రూర పరిపాలన జరిగించినందు వలన ఉపవాస దినము. - 1 రాజులు 12:27.

JUNE = సివన్ (Sivan)

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి
త్వరలో... టి.వి. వర్తమానములు

2011 సం॥లో “రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి” అనే నెలవారీ వార్తాపత్రిక అనే పేరుతో పుట్టి నాటి నుంచి నేటి వరకు వేల కుటుంబాలకు ఆశీర్వాదకరముగా, పలు రాష్ట్రాలకు పరుగులు తీసి, ప్రభువును ఘనపరచే విధముగా సేవకులకు పురిగొల్పుగా, యవ్వనస్తులను మండించేదిగా, చిన్నపిల్లలను ప్రభువు పాదాల చెంతకు చేర్చేదిగా ఉంటూ ప్రపంచములో జరుగుచున్న వార్తావిశేషాలను ఎప్పటికప్పుడు క్రైస్తవులకు, క్రైస్తవేత్తరులకు చేరవేస్తున్న ఒక మంచి క్రైస్తవ పత్రికగా పేరు నొందిన పత్రికే మన “రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి”, అయితే ప్రభువు మహాకృపనుబట్టి అదే శైలిలో మన దేశములో క్రైస్తవులు క్రైస్తవేత్తరులుగా నున్న లక్షలాది మందికి రక్షణాశీర్వాదకరముగా త్వరలో మీ ముందుకు ‘టి.వి.ఛానల్స్’ ద్వారా మన ఎడిటర్ గారి వర్తమానములు స్వయాన కళ్ళతో చూసే, చెవులతో వినే సదావకాశము. దయతో మీ అనుదిన ప్రార్థనల్లో జ్ఞాపకము చేసుకొని, మీ ప్రార్థనా సహకారాన్ని అందించండి.

పాస్టర్. జీవన్
- ఎడిటర్

మరిన్ని వివరములకు : బేతేల్ చర్చ్, రాజీవ్ కాలనీ,
చర్చ్ రోడ్, మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, విశాఖ-11.
Cell : 9396235152, 9542786220

ప్రతి దినం శుభ దినం

ప్రతి రోజు మీరు లేవకముందే మీకు/మీ కుటుంబానికి ఆ రోజంతటికి కావల్సిన దైవవాక్యము వేకువనే మీ మొబైల్ ద్వారా ఉచితముగా పొందుకునే అవకాశము మీ కోసం. అంతే కాదండోయ్ మీతో పాటు మీ స్నేహితులకు, అలాగే ఇంకెవ్వరికైనా సరే ఉచితమే. మీది అలాగే వారి నెంబర్లు ఈ క్రింది నెంబర్ కు SMS చెయ్యండి చాలు.

“నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుడి”.

ఈ నెంబరుకు S.M.S. చేయండి : 9542165188

సువార్తికులకు, సేవకులకు
మన్నికైన
మెగా సౌండ్ సిస్టమ్
ఒక సారి చార్జింగ్ పెడితే 7గం॥లు పనిచేసే మెగా సౌండ్ సిస్టమ్.
ఒక్కసారి కొంటే చాలు జీవితాంతం వాడుకోవచ్చు
ఒక కార్డ్ లెస్ మైక్ ఉచితం

దీని ప్రత్యేకతలు
- మెమోరీ కార్డ్ & పెన్ డ్రైవ్ తో పాటలు, వాక్యం.
- యల్.ఈ.డి. ల్యాంప్ వాడుకోవచ్చు.
- 1 కార్డ్ లెస్ మైక్, 2 వైర్ మైక్స్ ఏక కాలములో వాడుకోవచ్చు.
- లాప్ టాప్ ఇన్‌పుట్.

సెల్ : 9542786220, 9542165188

“నీ సంపాదన అంతయు ఇచ్చి బుద్ధి సంపాదించుకొనుము. దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును” - సామెతలు 4:7,8

సరికొత్త స్టాకు మీ కోసం
హెవెన్ వే బైబిల్ హౌస్
HEAVEN WAY BIBLE HOUSE

✤ బైబిల్స్ ✤ కీ చైన్స్ ✤ లాకెట్స్ ✤ స్టిక్కర్స్ ✤ లామినేషన్స్
✤ కంజర్స్ ✤ కాంగోస్ ✤ గిఫ్ట్ ఆర్టికల్స్ ✤ ప్రేయర్ ఆయిల్
✤ గ్లాస్, లైటింగ్, రేడియమ్ ఐటమ్స్ ద్రాక్షారసము, బ్రెడ్, గ్లాసులు, ట్రే లభించును

ప్రముఖ క్రైస్తవ సింగర్స్, సి.డి.లు, డి.వి.డి.లు, వి.సి.డి.లు, సినిమాలు, సాక్ష్యములు, చిన్నపిల్లల యాక్షన్ సాంగ్స్, ప్రముఖ రచయితల వ్రాసిన, పిల్లలకు, యౌవ్వనులకు, కుటుంబాలకు, సేవకులకు మరియు సంఘములు విశ్వాసములో బలపడుటకు ఆత్మీయ అభివృద్ధి చెందుటకు అవసరమైన పుస్తకములు,వస్తువులు లభించును.

లతా హస్పటల్ ప్రక్కన, హెవెన్ రోడ్, పాతగాజువాక, విశాఖ-26
వివరాలకు : 9542786220, 8978943534.

ఓర్పు అన్నింటికి మూలం, గ్రుడ్డు పొదిగినప్పుడే పిల్ల బయటకు వస్తుంది, పగులగొట్టినప్పుడు రాదు.
-అర్నాల్డ్ గ్లాస్‌గో

ఎడిటో 'రియల్'

దారిద్ర్యము

నుండి విడుదల పొందావా?

ప్రభువునందు ప్రియులైన **ఆర్.సి.ఎఫ్** పాఠకులకు కృపామయుడైన క్రీస్తు నామములో వందనములతో వ్రాయునది...

ప్రియ పాఠకులారా! మెల్లగా ఎండాకాలం గట్టెక్కామంటే అంతలోనే వర్షాకాలము వచ్చేసింది. వస్తే వచ్చింది కాని కంటిన్యూగా వర్షము కురిసి ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది కదా!. ఏదైనా తప్పదు మనకు. ఒక రోజు ఒక పెద్దాయనను తన మనుమడు తాతయ్యా! అన్ని కాలములలో మీకు ఏ కాలము ఇష్టము అని అడిగాడట. ఆ తాతయ్య ఇలా చెప్పారట. **ఎండా కాలములో ఎండలు వలన విసుకుదల, వర్షాకాలములో వర్షాలు వలన చిరాకు. చలికాలములో చలి చంపేస్తుంది.**

తాత :- ఇంకేదైనా కాలముందా మనవడా?
మను :- వెంటనే తాతయ్యా! నీకు సరైన
కాలమొకటుంది చెప్పనా?
తాత :- చెప్పు
మను :- ఇంకేముంది పోయేకాలమే మిగిలింది.

పాఠకా! కాలములను ఎంచడం మానకపోతే ఆ తాతయ్యలాగే మనకు కూడా పోయేకాలము సమీపిస్తుంది. పోయేకాలము రాకముందే నీవు ఏ కాలములో ఉన్నా ఆ కాలాన్ని సద్వినియోగము చేసుకొనుటకు ప్రయత్నం చేయు. ఎందుకంటే కాలం ఏదైనా ఏ సమయములో ఏది జరగాలో ఆ సమయానికి అది జరుగుతుంది. కాలానికి అనుకూలముగా మనము మారాలి తప్ప మనకు అనుకూలముగా కాలము మారదు. ముఖ్యముగా ఈ కాలము చల్లదనం వలన ఎక్కువగా **బద్ధకము, సోమరితనం** కలుగుతుంది. అయితే ఆ సోమరితనం వలన కల్గు నష్టమును తెలుసుకో.

ఈలాగు చేసి తప్పించుకొనుము :

నీ కన్నులకు నిద్రయైనను నీ కనురెప్పలకు కునుకు పాటైనను రానియ్యకుము. వేటకాని చేతినుండి లేడి తప్పించుకొనునట్లు ఎరుకు వాని చేతినుండి పక్షి తప్పించుకొనునట్లును తప్పించుకొనుము. సోమరీ!, చీమల యొద్దకు వెళ్ళుము వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము. వాటికి న్యాయాధిపతి లేకున్నను పై విచారణ కర్త లేకున్నను అధిపతి లేకున్నను అవి వేసవి కాలమందు ఆహారము సిద్ధపరచుకొనును, కోత కాలమందు ధాన్యము కూర్చుకొనును. సోమరీ! ఎందాక నీవు పండుకొనియుందువు? ఎప్పుడు నిద్ర లేచెదవు? ఇక కొంచెము నిద్రించెదనని, కొంచెము కునికెదనని, కొంచెముసేపు చేతులు ముడుచుకొని పరుండెదనని నీవనుకుందువు. అందుచేత దోపిడిగాడు వచ్చునట్లు దారిద్ర్యము నీ యొద్దకు వచ్చును. ఆయుధదారుడు వచ్చునట్లు లేమి నీ యొద్దకు వచ్చును. **సామెతలు 6:4-11.**

చదివారుగా ఇకనైనా చీమలను చూచి బుద్ధి తెచ్చుకొనుడి, లేకపోతే మీరు ఎప్పుడూ లేమితోను, లోటుతోను, దారద్ర్యముతోను అనగా పేదరికముతోను బాధపడాల్సి వస్తుంది. చదివితే సరిపోదు! చదివింది ఆచరణలో పెడితే ఆ వాక్యానికి లోబడినట్లు, అలా లోబడితేనే ఆశీర్వాదం చూడగలరు.

బద్ధకానికి స్వస్థి చెప్పి - దైవాశీర్వాదములకు పాత్రులు కండి.

ప్రభువు
మీకు సహాయం చేయును గాక!.

జీవన్

33 మందిని బాప్తీస్మమునకు సిద్ధపరచిన మన ఎడిటర్ గారి రక్షణ సందేశం

1 వ పేజి తరువాయి భాగం...

28 ఉదయకాల వర్తమానము లో మానవుడు ఆశాజీవి, ఆశ తీరాలంటే ఏమి చేయాలి? ఆయన (యేసుక్రీస్తుకు) కుమారునిగా, కుమార్తెగా మారి అడిగే హక్కు పొందాలని చెప్పారు. ఆ హక్కు పొందాలంటే పాపపు జీవితాన్ని విడిచిపెట్టి ప్రభువైన యేసును సొంత రక్షకునిగా అంగీకరించి, పరిశుద్ధ రక్తముతో కడుగబడి, పరిశుద్ధ జీవితాన్ని పొందుకోవాలని చెప్పి, ఆలాగు చేస్తే పరలోకము చేరతారని చెప్పి బాప్తీస్మము దాని విలువ, ప్రాముఖ్యత చెప్పారు. దానితో పరిశుద్ధాత్మ దేవుని సహాయములో 33 మంది బాప్తీస్మము పొందడానికి సిద్ధపడ్డారు. 31/05/15 ఆదివారం "7"మంది బాప్తీస్మము పొందడం కూడా జరిగింది. ఏది ఏమైనా సమస్త మహిమ ఘనత ప్రభావములు ఆయనకే చెల్లునుగాక ! ఇంకను మన ఎడిటర్ గారు అనేక ప్రాంతాలలో వాడబడాలని ప్రార్థించండి. మీ ప్రాంతాలలో మన ఎడిటర్ జీవన్ గారి ద్వారా సువార్త, వాక్యాన్ని అందించాలంటే

సంప్రదించండి : 9581640800.

అదే రోజు మ॥ 3 గం॥లకు మొదలై రాత్రి 11.50 ని॥ల వరకు యవ్వనస్తులకు పర్సనల్ కౌన్సిలింగ్ చేసి ఆత్మ వివేచన ద్వారా వారిని బలపరచి, ప్రోత్సహించి, పాప వ్యసనముల నుండి విడుదల చచ్చిపోవాలనుకున్న వారు కూడా నేనెందుకు చావాలి, నేను ప్రభువు కొరకు జీవిస్తాను అనే తీర్మానాలతో గృహాలకు తిరిగి వెళ్ళడం సంతోషనీయం.

--- ooo ---

హుదూద్ తుఫాన్‌కి నష్టపోయిన ...

క్రైస్తవ సంఘాల కాపరులు (కొందరు)

1 వ పేజి తరువాయి భాగం...

విశాఖ, న్యూస్‌లింక్ :- అక్టోబర్ 12/2014 న హుదూద్ తుఫాను కారణముగా విశాఖ జిల్లాలో గల సుమారు 500 చర్చీలకు పైగా భారీగా నష్టపోయిన సంగతి మనకు తెలిసిందే. ఈ సంగతి మన సి.ఎమ్.చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్ళగా మన సి.ఎమ్.గారు స్పందించి నవంబర్ 17వ తేదిన విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో వేలమంది విశ్వాసులు, పాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమావేశములో మన సి.ఎమ్ గారు హుదూద్‌కు నష్టపోయిన చర్చీలను తిరిగి నిర్మించుకొనుటకు 50వేల నుండి లక్ష రూ॥ల వరకు సహాయం అందిస్తాను అని వాగ్దానం చేసారు.

వాగ్దానం చేసి అనగా 01/06/2015 నాటికి 196 రోజులు అయినా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఏ సహాయం అందకపోవడం విచారకరము. అయితే ఈ మధ్య కొంత మంది నాయకులు 2వేలు, 3వేలు చొప్పున కొంత సహాయం అందించి సరిపెట్టు కోవాలని ప్రయత్నించుచున్నారు. అయితే ఈ విషయం మన సి.ఎమ్ గార్కి, కలెక్టర్ గార్కి తెలిసే చేస్తున్నారా? అనేది బాధితుల గోడు. ఈ విషయాన్ని సి.ఎమ్ చంద్రబాబు నాయుడు గార్కి చేరవేసి న్యాయం చేయాలని కోరుటకు మేము కలెక్టర్ గారిని సంప్రదించుటకు రాగా, ఆయన లేకపోగా, జాయింట్ కలెక్టర్ గారితో మాట్లాడగా వారు మేము నష్టపోయిన వారికి సహాయం అందించాలంటే ఆ చర్చ్ రిజిస్ట్రేషన్ అయ్యి ఉండాలి. పాస్టర్ గారు బైబిల్ ట్రైనింగ్ అయ్యి ఉండాలి, ఆర్డినేషన్ కూడా అయ్యి ఉండాలి. అలా ఉన్నవారి వివరాలు మాకందించండి, అన్ని ఉన్నవారికి సహాయము అందేటట్లు ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమమును **Dr. Anil Paul, President - CMJAC (Christian Minority Joint Active Committee)**. పాస్టర్.జోషఫ్.కె. రంగారావు **(Christian Minority Joint Active Committee)** గారు, బ్రదర్ జీవన్(రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి పత్రిక ఎడిటర్) మరియు సుమారు 100 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

--- ooo ---

కాపరులకు - హెచ్చరిక

రానున్న కాలము బహు కఠిన పరిస్థితులకు తావివ్వనుంది. ఎందుకంటే ప్రస్తుతం మన దేశములో గల దేవాలయములను ఎంక్వైరిలో పెట్టారు. తర్వాత వరుసలో చర్చిల ఎంక్వైరి జరిగే అవకాశములు ఎక్కువగా ఉన్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే ముందుగా జాగ్రత్తపడడం మేలని ఎడిటర్ జీవన్ తెలియజేయడమైనది. (మేలైనది చేయనెరిగియు ఆలాగున చేయని వానికి పాపము, నష్టము, కష్టము కలుగును)

(1) మీ చర్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారా?
(2) మీరు బైబిల్ ట్రైనింగ్ పొంది సర్టిఫికెట్ పొందారా?
(3) ఆర్డినేషన్ చేయించుకున్నారా?

గమనిక :- రుజువులతో సిద్ధపడండి.

ఇప్పటి వరకు ఈ మూడింటిలో ఏది లేకపోయినా ఉచిత సలహా కొరకు : **9391433200**

జనసంద్రమైన A.K.C.

1 వ పేజి తరువాయి భాగం...

ఇక వేరే చేసేది ఏమి లేక విశ్వాసుల ద్వారా మీరు ముందు చదివిన **A.K.C.** సర్పంచ్ గారిని సంప్రదించగా మొదట ససేమిరా ఇక్కడ ఎంత మాత్రము స్థలము లేదని చెప్పారు. మరలా స్థలం కొరకు ప్రార్థన చేసుకొని ఆదివారం కేవలం టెంట్ వేసుకొని ఆరాధన చేసుకొనుటకు అనుమతి కోరగా దానికి సరేనన్నారు. అప్పుడు పాడుబడి ఉన్న అక్కడ చిన్ని స్థలాన్ని శుభ్రపరచుకొని మొదట ఆదివారం కొంతసేపు ఎండలోనే ఆరాధన జరిపాము. ఆపై టెంట్ అద్దెకు తెచ్చుకొని జరిగించేవారము. కొన్నాళ్ళు తర్వాత దేవుని కృపను బట్టి ఒక టెంట్ కొని అందులో ఆరాధన కొనసాగించాము. కొన్ని రోజుల్లోనే ఆ టెంటు క్రింద కూడా ప్రజలతో నిండిపోయింది. అప్పటికే సంఘమంతా విశ్వాసముతో, కన్నీటితో, ఉపవాసముతో పట్టుదలతో సంఘ స్థలము కొరకు ప్రార్థించడం మొదలుపెట్టారు. సంఘ ప్రార్థన సంకెళ్ళను విడదీయగలదన్న వాక్య ప్రకారము దేవుడు కరుణించి సంఘ స్థలమును గ్రాంట్ చేశారు. సంఘమంతా కలిసి దేవుని కృప వలన చర్చి నిర్మాణము నిర్మించుకోగలిగాము.

ఇదంతా మాకెందుకు చెప్పుచున్నారనుకుంటున్నారా? ఎందుకంటే ఆ యేసయ్య మమ్ములను నమ్మి ఒక పెద్ద చర్చిని ఇచ్చారు. ఆ చర్చిని నూతన ఆత్మలతో నింపాల్సిన భారమును, బాధ్యతను పెట్టారు. అందుకనే మేమంతా సువార్త ప్రకటించి, నశించిపోతున్న ఆత్మలను మందిరమునకు నడిపించుచున్నాము. అదే భారముతో ప్రతి సంవత్సరము సభలను ఏర్పాటుచేసి ప్రజలకు సువార్తను అందించడం వాడుకగా మారింది. అదే బాటలో ఈ సంవత్సరం అనగా 2015 మే 3,4,5,6 తేదీలలో రక్షణ సువార్త మహా సభలను ఏర్పాటు చేసాము. ఈ మహా సభలలో దైవజనులు **టి.జెఫన్యా శాస్త్రి గారు, డా॥ ఎడ్వర్డ్ విలియమ్స్ గారు** దైవవర్త మానములు అందించారు.

ఆయా సంఘాల విశ్వాసుల విశేష స్పందన: ఈ సభలు మాకు ఎంతో ఆశీర్వాదకరముగా జరిగాయి. దైవజనులు అద్భుతమైన ఆత్మీయ ఆహారాన్ని సమృద్ధిగా అందించారు. మేము మునుపెన్నడు ఇంత గొప్ప సభలను ఈ ప్రాంతములో చూడలేదు. మరలా ఎప్పుడు?

అన్యుల స్పందన : ఇంతమంది క్రైస్తవులు ఉన్నారా? భలే వాక్యము చెప్పారు, ఇకపై మేము కూడా ఆ ప్రభువుని నమ్ముకుంటాము.

క్రొత్త కుటుంబాల కదలిక : ఇంతవరకు ఈ ప్రాంతములో ఇంత చక్కని మందిరముందని తెలియదు. మా కోసం ప్రార్థన చేయండి. మేము ఇకపై మందిరానికి వస్తాము.

త్రాగుబోతు కన్నీటి గాథ : నేను 10 సంవత్సరాల నుండి త్రాగుచున్నాను. (జీవన్ పాస్టర్ గారు మాట్లాడుచున్నప్పుడు కన్నీటి ఒప్పుకోలుతో) మీరు మాట్లాడిన మాటలు వింటుంటే నా కన్నీరు ఆగలేదు. ఇకపై త్రాగకుండా నా భార్య పిల్లల కోసము జీవిస్తాను. మా దగ్గరలో ఉన్న చర్చికి వెళ్ళతాను.

పెద్దల అభినందన : జీవన్ నీవు చిన్నవాడవైన మేము చేయలేని ఈ గొప్ప కార్యాన్ని నీవు చేసావు. నిన్ను చూసి మేము పురిగొల్పబడ్డాము. ఇకపై ఇలాంటివి అనేకమైనవి చేయాలి. గాడ్ బ్లెస్ యూ.

సేవకుల సందడి : జీవన్ మంచి ప్రాంతాన్ని ఎంచుకున్నావు. మంచి సేవ చేస్తున్నావు. సువార్త ప్రకటించి ప్రభువును మహిమపర్చావు. తప్పక ఆత్మల పంట చూస్తావు. మేము కూడా ప్రార్థిస్తాము.

ప్రతి స్పందన : మరలా ఎప్పుడు ఇలాంటి మీటింగ్స్. మాకు తప్పకుండా చెప్పండి. ప్లీజ్.

కృతజ్ఞతలు : ఈ సభలు ఇంత ఘనముగా జరగడానికి ప్రథమముగా దేవుని కృప, తర్వాత పాంప్లెట్, పోస్టర్, ఫ్లెక్సీ డిజైనింగ్ అద్భుతముగా రాత్రిబవళ్ళు కష్టించి చేసిన మా ఆపరేటర్ గారి కృషి.

అద్భుతమైన ఉన్నత సౌండ్ & లైటింగ్ నందించిన రాజ్ సౌండ్స్ అధినేత రాజు గార్కి స్టేజ్, చైర్స్ & మెటీరియల్ అందించి సహకరించిన రాజు సప్లయర్స్ వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. సభల కొరకు సంఘబిడ్డలు, పరిచారకులు ముఖ్యముగా యంగ్ రివైవల్స్(యూత్‌వారు), పోస్టర్స్ అంటించడం దగ్గర మొదలుపెట్టి సభలు ముగిసే వరకు రాత్రింబవళ్లు నిద్రాహారాలు మరచి ప్రార్థించి, కష్టించి, శ్రమించి, ఎంతో బాధ్యతగా భారమంతటిని వారి భుజాలపై వైసుకొని ఘన విజయాన్ని సొంతము చేసుకున్నారు. విశ్వాసులు మరియు సేవకులలో సైతం వావ్ అనిపించుకొన్నారు. మళ్ళీ మళ్ళీ ఇలాంటి సభలు జరగాలని కోరునట్లు చేయగలిగారు.

మనవి : ఈ సభల ద్వారా అందించబడిన సువార్త ఫలించునట్లు సంఘములోనికి నూతన ఆత్మలు చేర్చబడునట్లు ప్రార్థించండి.

--- ooo ---

గత ఎండ తీవ్రతకే అంత భయపడిపోయారు కదా! మరి నిత్య నరకాగ్ని ఎలా ఉంటాదో ఆలోచించారా ?

'కన్నీరు' కట్టిన కుటుంబం

ప్రభువు నందు ప్రియ **R.C.F.** కుటుంబ సభ్యులకు వ్రాయునది ఏమనగా...

ప్రియులారా! కన్నీరు కుటుంబాన్ని మార్చడం ఏమిటి? అనేదేగా మీ ప్రశ్న? అయితే చదవండి మీకే తెలుస్తుంది.

ఒకరోజు సంఘము మరియు పెద్దల సమక్షములో, క్రైస్తవ పద్ధతిలోనే ఒక అమ్మాయికి, అబ్బాయికి ఘనముగా వివాహం జరిగింది. కొన్ని రోజులు వారి దాంపత్య జీవితం ఎంతో సంతోషానందాలతో కొనసాగింది. కొన్ని రోజులు తర్వాత అత్తమామలు ఆ కోడలిని హింసించడం మొదలుపెట్టారు. దానితో భర్త కూడా తల్లిదండ్రుల మాటలు విని తన బెల్టు "క్లిప్" తో కొట్టి చిత్రహింసలకు గురి చేసేవారు. మరో ప్రక్క మరిది, మరదలు కూడా ఏకమై భయంకరముగా వేధిస్తుండడం అలవాటుగా మారిపోయింది. ఆమె తల్లిదండ్రులిద్దరు చనిపోయారు. అక్క, అన్నలున్నా వాళ్ళతో ఎప్పుడు ఈమె ఇక్కడ అనుభవిస్తున్న కష్టాలు చెప్పలేదు. ఎంత కష్టాన్నైనా భరించి, బాధను దిగమ్రింగుకుంటూ వచ్చింది. అయితే ఆమె ఒక మంచి పని చేసింది. అదేమంటే పరిశుద్ధ గ్రంథములో **ఆది॥ 21:16-19** ఈ మాటలు చదివింది. హాగరు అనే ఒక స్త్రీ శారా అనే తన యజమానురాలు మాట విని శారా భర్తతో కాపురానికి తలవంచింది. ఆపై ఒక కుమారుని కని ఆయనకు ఇష్మాయేలు అని పేరు పెట్టారు. తరువాత కాలములో శారా అబ్రహాములకు ఇస్సాకు పుడతాడు. ఒకరోజు ఇస్సాకు, ఇష్మాయేలు కలిసి ఆడుకొంటుండగా అది శారాకి నచ్చలేదు. దానితో వెంటనే తన యజమానునితో ఇలా చెప్పింది. హాగరును, ఇష్మాయేలును తరిమి వేయుమనగా, అతడు వారిని అరణ్యములో విడిచిపెట్టేసాడు. వారు అరణ్యములో వాళ్ళ దగ్గర ఉన్న నీళ్ళు కూడా అయ్యిపోయాయి. కుమారుడు ఇష్మాయేలు బోరున ఏడుస్తున్నాడు. కన్న తల్లి మనస్సు ఊరుకోక, చేసేది ఏమి లేక, ఆ బాబుని ఒక చెట్టు క్రింద వేసి కాస్త దూరముగా వెళ్ళి **ఎలుగెత్తి ఏడ్వడం** మొదలుపెట్టింది. **"ఈ పిల్లవాని చావు నేను చూడలేనని అనుకొని, వింటివేత దూరము వెళ్ళి అతనికి ఎదురుగా కూర్చుండి, ఎలుగెత్తి ఏడ్చెను ... అప్పుడు దేవుని దూత... భయపడకుము ... వానిని గొప్ప జనముగా చేసెదనని ఆమెతో అనెను. మరియు దేవుడు ఆమె కన్నులు తెరిచినందున ఆమె నీళ్ళ ఊట చూసి వెళ్ళి ఆ తిత్తిని నీళ్ళతో నింపి చిన్నవానికి త్రాగనిచ్చెను."**

అలాగే మరొక ఆమెను చూద్దాం. ఆమెకు వివాహమై చాలా సం॥రాలు గడిచాయి, కాని పిల్లలు కలుగలేదు. తన తోటి పెనిన్నాకు పిల్లలు పుట్టారు. ఈమెకు పిల్లలు పుట్టకపోవడం కంటే, ఆమెకు పిల్లలు పుట్టడం వలన అందరు ఆమెను హేళన చేయడం, సూటిపోటి మాటలతో మనోవేదనకు గురిచేయగా, ఆమె చేసేది లేక దేవుని మందిరములోనికి పోయి, దేవుని పాదాలు పట్టుకొని 3 దినాలు **కన్నీరు విడుచుచూ** (... హన్నా యెహోవా మందిరమునకు పోవునప్పుడెల్ల అది ఆమెకు కోపము పుట్టించును గనుక ఆమె భోజనము చేయక **ఏడ్చుచు** వచ్చెను. **- 1 సమూ॥ 1:6) బహు దుఃఖాక్రాంతురాలై** వచ్చి యెహోవా సన్నిధిని ప్రార్థన చేయుచూ **బహుగా ఏడ్చుచు (1 సమూ॥ 1:10)** ... నీ సేవకురాలనైన నాకు కలిగియున్న శ్రమను చూచి, నీ సేవకురాలనైన నన్ను మరువక జ్ఞాపకం చేసికొని,... నాకు మగపిల్లను దయచేసినయెడల... వాడు బ్రతుకు దినములన్నియు నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతు నని మ్రొక్కుబడి చేసికొనెను. ...యెహోవాను ప్రార్థన చేసిన స్త్రీని నేనే. కాబట్టి ఆ(ఈ) బిడ్డను యెహోవాకు ప్రతిష్టించుచున్నాను; తాను బ్రతుకు దినములన్నిటను వాడు యెహోవాకు ప్రతిష్టితుడని చెప్పెను. 1 సమూ॥ 2:27,28.

ప్రియ స్త్రీ! గమనించావా హాగరు తన బిడ్డ ఎలాగో చచ్చిపోతాడు అని ఊరుకోలేదు, అలాగని మనుష్యుల యొద్దకు పరుగెత్తలేదు. **ఎలుగెత్తి ఏడ్చి, కన్నీరు విడిచి** నీటి బుగ్గను చూడగల్గింది. దానితో బిడ్డను బ్రతికించుకోగల్గింది. ఆ బిడ్డే ఇప్పుడు ముస్లిములకు నాయకుడు. ఆ బిడ్డ నుంచే ముస్లిములు తయారయ్యారు.

అలాగే హన్నా తనకు బిడ్డలు లేరని, ఇక కలగరని సరిపెట్టుకోక, ప్రభువు పాదాల యొద్ద **బహు దుఃఖముతో** ఏడ్చి **కన్నీరు విడిచి కన్నీటి ప్రార్థనతో** కుమారుని సంపాదించుకొంది. ఆ కుమారుడే సమూయేలు. ఇలాంటి ప్రవక్త అప్పటికీ ఇప్పటికీ లేడు.

మొదట మీకు పరిచయం చేసిన స్త్రీ ఈ సంగతులు చదివిన వెంటనే ఆమె ఏమి చేసిందో తెలుసా? వాళ్ళలాగే **కన్నీరు విడుస్తూ, ఏడుస్తూ, బహుదుఃఖాక్రాంతురాలై కన్నీటి ప్రార్థన** చేయడం ప్రారంభించింది. ఆమె కన్నీరు ఆమె కుటుంబాన్ని అద్భుతముగా మార్చేసింది. ఒకప్పుడు చిత్రహింసలకు గురిచేసిన భర్త ఇప్పుడు ఆమెను "మమ్మీ" అని పిలుస్తున్నారు. అంతే కాదు ఎంతో ప్రేమానురాగాలతో ఒక తల్లిలాగా చూసుకొంటున్నాడు. ఒకప్పుడు సమాధానం, సంతోషం, ఆనందం అన్నిటికి దూరమైన వీరు, ఇప్పుడు వాటికి బంధువై ఎంతో సంతోషముగా ప్రభువును స్తుతిస్తున్నారు.

ఇది చదివిన నీ సంగతేంటి? నీవు అదే పరిస్థితిలో ఉంటే మరింకెందులాస్యం. వేయి మోకాళ్ళు - విడువు కన్నీరు - పొందు ప్రతిఫలం - ఆపై నీ కుటుంబాన్ని కట్టుకో. దేవుడు నీకు తోడైయుండి నీకు సహాయం చేయును గాక!.

--- ooo ---

లిటిల్ నాలెడ్జ్ ఫర్ కిడ్స్

పిల్లలూ! ఈ ప్రశ్నలకు సమాధానములను మీ పెద్దలను అడిగి తెలుసుకొని వ్రాయండి.

1. బాల్యములో దేవుని స్వరాన్ని ఎంత మంది విన్నారు? వారెవరు?
2. బాల్యములోనే సింహాన్ని చంపింది ఎవరు?
3. బాల్యములోనే సువార్త ప్రకటించింది ఎవరు?
4. బాల్యములో చచ్చిపోయి బ్రతికింది ఎవరు?
5. బాల్యములో యేసుప్రభువుకి కొండమీద రెండురకాల వస్తువులు ఇచ్చింది ఎవరు?
6. బాల్యములోనే దేవాలయములో పెద్దలలో వాక్యాన్ని తర్కించింది ఎవరు?
7. బాల్యములోనే నీటిలో ప్రయాణించింది ఎవరు?
8. బాల్యములో ఎక్కువ దూరం ప్రయాణం చేసింది ఎవరు?
9. బాల్యములో గొర్రెలు కాచింది ఎవరు?
10. నీ బాల్యములో నీవు దేవుని కొరకు ఏమి చేసావు?

మత్తయి గత సంచిక జవాబులు

1. హేరోదు ఆ శిశువును(యేసు) ని సంహరించాలని ఎదురు చూచుచున్నాడు. - మత్తయి 2:13
2. ఐగుప్తునకు పారిపోయి నేను మీతో తెలియజెప్పు వరకు అక్కడనే ఉండవలెనని అతనితో చెప్పెను. - మత్తయి 2:13
3. ఆ జ్ఞానులు తన్ను అపహసించిరని హేరోదు గ్రహించి బహు ఆగ్రహము తెచ్చుకొని. - మత్తయి 2:16
4. 2సం॥లు మొదలుకొని తక్కువ వయస్సు గల మగ పిల్లలనందరిని వధించెను. - మత్తయి 2:16
5. హేరోదు చనిపోయిన తరువాత. - మత్తయి 2:19
6. 2 సార్లు.
7. అర్కెలాయి హేరోదు కుమారుడు ఏలుబడి చేసెను. - మత్తయి 2:22
8. నీవు లేచి ఆ శిశువును తీసుకొని ఇశ్రాయేలు దేశమునకు వెళ్ళుము. - మత్తయి 2:20
9. నజరేతు అనే ఊరిలో కాపురముండిరి. - మత్తయి 2:23.
10. ప్రవక్తయైన యిర్మీయా ద్వారా చెప్పబడిన వాక్యము నెరవేరెను. - మత్తయి 2:18.

ప్రతి నెల ఒక్కో అపోస్తులుల చరిత్ర ! చదివి ఆనందించండి

తోమా

గత సంచిక తరువాయి...

పరిశుద్ధ తోమా ను "దిదుమ" అని కూడా అంటారు. అంటే "కవలలు" అని అర్థము. ఇతనితో జన్మించిన సోదరి లేక సోదరుని వివరములు లేవుగాని, ఇతడు గలలియ ప్రాంతపు జాలరి అని చెప్పగలము. మొదటినుండి ఇతడు అనుమానస్థుడు లేక ఎక్కువగా ప్రశ్నించేవాడు. అందుకని ఇతనిని "అనుమానాల తోమా" అంటారు. యేసుప్రభువును నిష్కల్మషంగా ప్రేమించాడు. ఇతనిని గూర్చి యోహాను సువార్తలో ఎక్కువగా ఉంది. మత్తయి సువార్తలో ఇతని అపోస్తలత్వమును గూర్చి వ్రాసి వుంది. మత్తయి 10:3; మార్కు 3:18; లూకా 6:15; అపో.కా॥ 1:13.

యోహాను సువార్తలో లాజరు ప్రాంతమయిన బేతనియకు వెళ్ళటానికి ఇతర శిష్యులు ఆ ప్రాంతంలో ప్రభువుపై వ్యతిరేకతను బట్టి అనుమానించినప్పుడు తోమా శిష్యులతో "మనము (ప్రభువుతో గూడా చనిపోవుదము రండి" అని వారికి ధైర్యము చెప్పి అక్కడకు వెళ్ళాడు యోహాను 11:16. ఇది తోమా ధైర్యమునకు , తెగింపుకు మంచి ఉదాహరణ యోహాను14:5 ప్రకారము. అందుకు తోమా "ప్రభువా యెక్కడికి వెళుచున్నావో మాకు తెలియదే, ఆ మార్గము ఎలాగు తెలియునని ఆయనను అడుగగా" ఈ విధముగా తోమా తన సందేహములను ప్రభువును అడిగి తెలుసుకొనే తత్వముగల వ్యక్తి.

పునరుత్థాన సమయములో తోమా లేడు. ఆ తరువాత శిష్యుల మాటలతో ఏకీభవించలేదు. "శిష్యులు మేము ప్రభువును చూచితిమి అని అతనితో అన్నప్పుడు "నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆయన మేకుల గురుతులలో, నా చేయి ఆయన ప్రక్కలో ఉంచితేనేగాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను". యోహాను 20:25.

ఎనిమిది దినముల తరువాత ప్రభువు అపోస్తలుడైన తోమాతో సహా అందరు ఉన్న సమయములో ఆశ్చర్యకరముగా వారి మధ్యకు వచ్చి నిలబడ్డారు) ప్రభువు తోమాను పిలిచి "రమ్ము నా గాయములను పరీక్షించుమని చెప్పెను." అందుకు తోమా "నా ప్రభువా నా దేవా" అని ఆరాధించాడు. ప్రభువు తోమాను అవిశ్వాసివి కాక విశ్వాసివై యుండుమని చెప్పారు. మరియు తోమాతో నీవు చూచి నమ్మితివి, చూడక నమ్మినవారు ధన్యులు అని చెప్పారు. యోహాను 20:24-29.

యోహాను, తోమా ఒకే పట్టణవాసులు. వృత్తికి జాలరులు. బాల్యమునుండి వారు స్నేహితులు. యేసుప్రభువు తిబెరియ సముద్ర తీరములో శిష్యులను పిలిచినప్పుడు తోమా కూడా ప్రభువుచే పిలువబడిన శిష్యుడు. యోహాను తన సువార్తలో అందువలననే తోమాను గూర్చి వివరంగా వ్రాసాడు.

తోమా అనుమానస్తుడే గాని మరి ఎటువంటి మానసిక ఆందోళన కలిగినవాడు కాదు. అందువల్లనే ఇతడు నిష్కళంకమైన విశ్వాసిగా పేరుపొందాడు.

తోమా పరిచర్య, కార్యక్రమాల వివరణ :

పేతురు తరువాత వాస్తవిక అపోస్తులుడు తోమా అని చెప్పవచ్చు. తన పరిచర్యలో తోమ బబులోనును దర్శించాడు. పశ్చిమ ప్రాంత క్రైస్తవ ప్రచారము కన్నా తూర్పు ప్రాంత క్రైస్తవ అపోస్తలుల ఉద్యమాలకు తోమా మూలకారకుడు. ఆ దినాలలో క్రైస్తవ్యము పశ్చిమం కన్నా తూర్పు ప్రాంతాలలోనే అధికముగా అభివృద్ధి చెందింది. వీటన్నిటికి ఆ కాలమునాటి క్రైస్తవ ఉద్యమాలు, వాటి ప్రాముఖ్యత, పశ్చిమ ప్రాంత దేవాలయాల వృద్ధి, రోమా, కాన్‌స్టాంట్‌నోపిల్ చుట్టూ జరిగిన చరిత్ర సంఘటనలు, అప్పటి వ్రాతలు, వాటి వివరణ మనకు వాస్తవిక ఆధారములు.

తూర్పు ప్రాంతము దేవాలయాల
సాంప్రదాయములు :

ఆ కాలములో తూర్పుప్రాంతములో క్రైస్తవత్వం అపోస్తలుల ద్వారా, కథొలిక్కుల దేవాలయముల ప్రచురణల ద్వారా క్రైస్తవత్వము విస్తరించింది. ఈ ప్రమేయములో క్రైస్తవత్వ పరిచర్య తొలి అధిపతులుగా పేతురు, తోమా, తద్దయి, మేరి (120 మందిలో ఒకరు) అని చెప్పవచ్చు. వీరు అనేక దేవాలయములకు మూలపురుషులు. క్రైస్తవ్యము ను స్థాపించిన అపోస్తలులు క్రైస్తవత్వ పురోభివృద్ధి, మొదటి శతాబ్దంలో దేవాలయము వరకు పరిమితమై యుండేది. అ దేవాలయము ఒక బిషప్పు,లేక"పెద్ద" అనే వ్యక్తితో నడిపించబడేది. దేవాలయ కార్యక్రమాలు అన్నీ ఇతడే నిర్వహించేవాడు. ఆ విధముగా ప్రతి ప్రాంతమునకు ఒక "పెద్ద" లేక బిషప్పు ఉండేవాడు.

తూర్పు ప్రాంతపు దేవాలయ సముదాయమంత ప్రభువు శిష్యులకు మాత్రమే పరిమితము. అందులో ఒక దేవాలయము బెత్లెహేము నుండి తిరిగి వచ్చిన తరువాత "రెసాయె" అంటే ఉత్తర ఇరాన్ దేశములో కట్టబడింది. ఆ పీఠాధిపతి చిన్నతనములోనే నియమించబడ్డాడు. ఈ పీఠాధిపతి తోమాను గూర్చి వ్రాసాడు. దేవునిచేత నడిపింపబడి తోమా, మధ్య తూర్పు ప్రాంతాలలో దేవాలయములను ప్రతిష్టించాడు. తగిన యాజకులను పరిచర్యలో అనేక వేలమంది యేసుప్రభువును నమ్మి, విశ్వసించి, మారుమనస్సు పొందారు. వీరికి తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలో బాప్తీస్మము నిచ్చాడు. కొందరిని ప్రత్యేకముగా అభిషేకించాడు. వారందరికి ప్రార్థన చేసుకోటానికి దేవాలయములను కట్టించాడు. వారి ఆత్మీయ ఎదుగుదలకు కావలసినవన్నీ సమకూర్చాడు. ఈ ప్రక్రియలో తోమా అనేక కష్టాలను, సమస్యలను ఎదుర్కొన్నాడు. చివరికి రాజైన "మిజ్‌డిచె" తోమాను గుర్రములచే త్రొక్కించాడు. ఈ విధంగా హతసాక్షి మరణమును పొందాడు.

తోమా, 1900 సంవత్సరాల క్రితము బబులోనులో క్రైస్తవులకు ఒక దేవాలయము కట్టించి ఆ తరువాత దైవ ప్రేరణతో హిందూదేశమునకు (భారతదేశము) పరిచర్య నిమిత్తము వచ్చాడు. ఇతని సువార్త మంచి నేలను పడిన విత్తనమువలె విస్తరించింది. ఆసియా ప్రాంతమంతా ఫలించింది. చరిత్ర గడిచేకొద్దీ ఈ దేవాలయ కీర్తి తగ్గటం ప్రారంభించింది. అయిననూ ఇప్పటికీ పరిశుద్ధుల జ్ఞాపకాలు నిలిచిపోయాయి. ఆర్చిబిషప్ ఆఫ్ కాంటర్‌బరి ఈ బబులోను దేవాలయం చూచాడు.

...... తరువాయి భాగం వచ్చే సంచికలో .....

ఇతరులను గూర్చి తెలుసుకొన్నవాడు విద్యావంతుడు. తనను తాను తెలుసుకున్నవాడు వివేకవంతుడు. - లావోట్జే

'యవ్వన' ఉజ్జీవం Young Revive

కావాలా యువత.!

PART - 1

ఎంజాయ్ ఇన్ టీనేజ్

13 years to 19 years కాని...

యవ్వన రక్తము చిందించిన యేసుక్రీస్తు రక్తప్రోక్షణతో ప్రియ యవ్వనులతో ఒక్కమాట... ఈ సంచిక నుంచి ఈ కాలమ్‌లో **YOUNG REVIVE** "యవ్వన ఉజ్జీవం" పేరుతో ప్రతి నెలా మిమ్ములను ఉజ్జీవింపజేయుటకు సరిక్రొత్త ఆలోచనలతో మీ కోసం.

ప్రియ దేవుని బిడ్డా తల్లి గర్భమునుండి పుట్టింది మొదలు 12 Years (పన్నెండు సంవత్సరాల వరకు) బాల్యము, 13 Years (పదమూడు సంవత్సరాల వయస్సు మొదలు టీనేజ్), 13 నుంచి 19 వరకు టీనేజ్ అంటే యవ్వనకాలం ప్రారంభదశ సమస్య ఏమంటే ఈ 13 నుంచి 19 సంవత్సరాల వయస్సులోనే ఆ వ్యక్తి భవిష్యత్ నిర్ణయం ఉంటుంది.

హలో నీవు ఇదే age లో ఉన్నావా ?

జోక్ ఏమిటంటే అమెరికాలో 50 సం॥ల వాళ్ళని కూడా యూత్ గానే భావిస్తారు. ఇండియాలో ఐతే 13 నుంచి సుమారు 30 సంవత్సరాల వరకు యూత్ భావిస్తారు.

ఏది ఏమైనా ఒక్క సంగతి గమనించు – కొందరు పుట్టకముందు తల్లి గర్భములోనే చనిపోతున్నారు, కొందరు పుట్టగానే, కొందరు కొన్నాళ్ళు తర్వాత ఇలా బాల్యములోనే కొన్ని లక్షలమంది యవ్వన దశలోనికి ప్రవేశించ కుండానే మరణాన్ని చవిచూస్తున్నారు.

ఆలోచించావా? దేవుడు నిన్ను మరణించినవారి వలె కాక ఎంతో ప్రేమించి, నీ పట్ల ఒక గొప్ప ప్రణాళిక కల్గి నిన్ను యవ్వన దశలోనికి ప్రవేశ పెట్టారు. లేకపోతే నీ తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు ఎప్పుడో మరచిపోయివుండే వారు. ఇప్పుడైనా గ్రహించావా? ఈ సత్యాన్ని గ్రహిస్తే చాలా సంతోషం – గ్రహించావో లేదో ఇది చదివాక చెప్పు.

ఒకరోజు ఇద్దరు యవ్వనులు వారికున్న సమస్యలను బట్టి ఒక సముద్రపు ఒడ్డున నడుచుకుంటూ వెళ్తున్నారు. కొంచెం దూరం వెళ్ళాక ఒక చిన్న బుట్టతో ఏవో ఉంటే, అవి తీసుకొని వాళ్ళిద్ధరు ఒక్కొక్కటి సముద్రములోనికి విసురుతూ నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సముద్రములో ఈత కొరకు వచ్చిన మరొక యవ్వనస్తుడు వారు విసిరిన దానిని చేత్తో పట్టుకొన్నాడు. పట్టుకొని నీటిలో కడిగి పరిశీలించగా అది వజ్రం అని గుర్తించాడు. వెంటనే వారి దగ్గరకొచ్చి హలో మీరు విసురుచున్నవి ఏమిటో మీకు తెలుసా అని ప్రశ్నించగా! ఆ అవేవో దొరికాయి మాకున్న అప్పుల సమస్య వలన విసుగుదలలో ఉన్నమేము ఏమి చేయాలో తోచక వాటిని విసురుకుంటూ వచ్చాము అని బదులిచ్చారు. ఇంకా ఎన్ని ఉన్నాయి మీ దగ్గర అని అడుగగా, ఇంకేమి మిగలలేదు, అన్ని విసిరివేశామన్నారు. ఆ యవ్వనస్తుడు నెత్తి బాదుకొని ఎంత పనిచేశారు. మీరు విసిరినవి ఏమిటో తెలుసా? కొన్ని కోట్ల విలువ చేసే వజ్రాలు. అవి మీరు పరిశీలన చేసి ఉంటే గనుక మీ సమస్యలన్ని తీరిపోగా మీరు కోటీశ్వరులు అయి ఉండేవారు. దానికిదే మీకానవాలు మీరు విసిరిన రాళ్ళల్లో నేనొకటి పట్టుకున్నాను. ఇదిగో చూడండి. అది చూసిన వారిద్దరు నెత్తినోరు బాదుకొని ఆ సముద్రము దగ్గర దొర్లి దొర్లి ఏడ్వడం మొదలుపెట్టారు. చేతులు కాలకముందే ఆకులు పట్టుకోవడం అంటే ఇదే.

యవ్వన జీవితములో ప్రవేశించిన నీవు కూడా ఒక్కొక్క విలువైన రోజును, దినాన్ని, నెలను, సంవత్సరాన్ని ఏమి గుర్తించకుండా ఎంజాయ్ అనే పేరుతో నాశనం చేసుకుంటున్నావేమో! ఇప్పటికైనా మేల్కొని ప్రతి దినము, ప్రతి నిమిషము ఒక వజ్రంగా విలువైనదిగా భావించి నీ యవ్వన జీవితాన్ని చక్క దిద్దుకొని యవ్వన మేలులు పొందుకో!. ఏది చేసినా ఆచితూచి ఆలోచించి వేయి, అప్పుడు తప్పక మేలు పొందుతాము. దినములు చెడ్డవి గనుక సమయమును పోనియ్యక సద్వినియోగపరచుకో!.

యవ్వనమనేది చాలా విలువైనది. ఎందుకంటే ఈ లోకములో ఏ బలమైన పని చేయాలన్న అనగా చదువు, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం, ఇలా ఏది చేయాలన్నా యవ్వనులు లేకుండా ఏది అవ్వదు. అది లోకములోను అలాగే సంఘములో కూడా ఉదా:– పాటలు పాడాలన్నా, మ్యూజిక్ వాయించాలన్న, పరచర్య చేయాలన్నా, సువార్త ప్రకటించాలన్నా, ఆత్మలను సంపాదించాలన్నా ఇంకా ఏది చేయాలన్నా అది యవ్వనులకే సాధ్యము.

ప్రియ యవ్వనుడా! నీ విలువైన వజ్రం లాంటి నీ యవ్వనాన్ని ఏమి చేస్తున్నావు. వారు సముద్రములోకి విసిరినట్లు లోకములో తిరుగుతూ వృధాగా జీవిస్తున్నావా? లేదా ఆ ఈత కొట్టే యవ్వనస్తునిగా వారి విసిరిన రాయిని పట్టి వజ్రంగా గుర్తించినట్లు నీవు గుర్తిస్తున్నావా?

ఇంత వరకు గుర్తించకపోయిన ఈ క్షణము నుంచి యైనా గుర్తించి నీ విలువైన యవ్వన జీవితాన్ని ప్రభువు చేతుల్లో పెట్టి గొప్ప ఆశీర్వాదాలను సొంతము చేసుకో.

ఉదా :- ఒక రోజు కొండమీద యేసుప్రభువు వారు కొండమీద 5వేల మందికి పెట్టడానికి ఏమి ఉన్నాయని అడుగగా, ఒక చిన్న బాలుడు 5 రొట్టెలు, రెండు చిన్న చేపలు ఇచ్చాడు అవి యేసయ్య చేతుల్లోకి రాగా, వాటిని ఆశీర్వదించగా అది 5వేల మందికి పెట్టగా 12 గంపలు మిగిలాయి.

అలాగే నీవు దేవుని చేతుల్లోకి వస్తే నిన్ను అలాగే ఆశీర్వదిస్తాడు - ఆమెన్. నమ్మి ఆయన చేతుల్లోకి రా - పొందుతావు పరిపూర్ణ ఆశీర్వాదాన్ని.

నీ యవ్వనం మరింత ఉజ్జీవింపబడుటకు కావల్సిన ఉజ్జీవం కొరకు వచ్చే సంచిక తప్పక చదువు.

--- ००० ---

స్పిరిట్ ఆఫ్ యూనిటీ

పాస్టర్స్ & ఇవాంజిలిస్ట్స్ ఫెలోషిప్

స్పిరిట్ ఆఫ్ యూనిటీ పాస్టర్స్ & ఇవాంజిలిస్ట్స్ ఫెలోషిప్ పుట్టి పది కాలాలు కూడా కాకుండానే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, పలువురికి పలు రకాల ప్రయోజనాలను చేపడుతూ, ఒక ప్రక్క ప్రభువుకు మహిమకరముగా, మరో ప్రక్క పాస్టర్స్‌కు ఆశీర్వాదకరముగా, ఇంకో ప్రక్క సంఘాలలో ప్రజలకు(విశ్వాసులకు) ఫలభరితముగా ఉంటూ ముందుకు దూసుకుపోతున్న పాస్టర్స్ ఫెలోషిప్ అని పలువురు అభినందించడం ఆశీర్వాదకరము.

వీరంతా నెలలో రెండు రోజులు(అనగా ప్రతీనెల మొదటి సోమవారం సంపూర్ణ రాత్రి ప్రార్థన మరియు మూడవ సోమవారం పగలు 10గం॥ల నుండి కూడిక) కలిసి సకల ప్రజల కొరకు మరియు సేవకుల అవసరతల కొరకు ప్రార్థిస్తున్నారు. ఈ విధముగా ప్రతి కూడికలో, ప్రతి ప్రార్థనలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొంటున్నారు. ఈ బిజీ కాలములో ఈ ఆత్మీయ పద్ధతి ఎంతో హర్షించదగ్గ విషయము. ఈ ఫెలోషిప్ ఇంత ఆశీర్వాదకరముగా, ఆత్మీయముగా ముందుకు సాగుటకు గల కారణము మొదట దేవుని కృప అయితే, ఆపై ప్రెసిడెంట్ : ఎ.జాకబ్ గారు, సెక్రటరీ : ఎస్.జాకబ్ గారు, ట్రెజరర్ : ఇశ్రాయేలు రాజ్ గారు మరియు ఐక్యతలో నున్న దైవజనుల సలహాలతో ముందుకు ఘనవిజయంతో దూసుకుపోతుంది. ఇంకను ముందుకు అనేక ప్రణాళికలు కలిగి దైవచిత్తము కొరకు కనిపెడుతూ, రానున్న కాలములో దేవుని మహిమార్థమై ఆసక్తికరమైన మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆశిస్తున్నారు.

ఇకముందుకు ఎలా కొనసాగుతుందో వేచి చూద్దాం, వారి కొరకు ప్రార్థిద్దాం.

– ఎడిటర్.

బైబిల్ బ్రెయిన్



ఈ సంచిక స్పెషల్

బైబిల్‌లోని పదాలు/పేర్లకు అర్థాలు

1) దక్షిణ పాలస్తీనా ప్రదేశమునకు మరియొక పేరు ఏమిటి ? **జ)** నెగెబు **(ఆది॥ 13:1)**

2) 'ఏల్ ఏల్యోన్' అను మాటకు అర్థం ఏమిటి ? **జ)** సర్వోన్నతుడగు దేవుడు **(ఆది॥ 14:20)**

3) 'ఎల్‌షద్దాయ్' అను మాటకు అర్థం ఏమిటి ? **జ)** సర్వశక్తిమంతుడు **(ఆది॥ 17:1)**

4) 'బెయెర్షబా' అను మాటకు అర్థం ఏమిటి ? **జ)** సాక్ష్యార్థమైన బావి **(ఆది॥ 21:31)**

5) 'ఏల్ ఏలోమ్' అను మాటకు అర్థం ఏమిటి? **జ)** నిత్య దేవుడైన యెహోవా **(ఆది॥ 21:33)**

6) 'యెహోవా యీరే' అను మాటకు అర్థం ఏమిటి ? **జ)** దేవుడే చూచుకొనును **(ఆది॥ 22:14)**

7) 'బేతేలు' అను మాటకు అర్థం ఏమిటి ? **జ)** దేవుని మందిరం **(ఆది॥ 28:19)**

8) 'పెనూయేలు' అను మాటకు అర్థం ఏమిటి? **జ)** దేవుని ముఖము **(ఆది॥ 32:30)**

9) 'ఏల్ ఎలోహేయ్ ఇశ్రాయేల్' అను మాటకు అర్థం ఏమిటి ?

జ) ఇశ్రాయేలు దేవుడే దేవుడు **(ఆది॥ 33:20)**

10) 'బెనోని' అనగా ఏమి ? **జ)** దుఃఖపుత్రుడు **(ఆది॥ 35:18)**

అంత్యదినములను గూర్చిన ప్రవచనములు

... గత సంచిక తరువాయి భాగం ...

14. దేవుని వాక్యమును తృణీకరించెదరు.
 - 2 తిమోతి 4:3,4; 2 పేతురు 3:3,4,16.
15. దేవుని తృణీకరించెదరు.
 - కీర్తనలు 2:1-3
16. దేవదూషణ అధికమగును.
 - 2 తిమోతి 3:2; 2 పేతురు 3:3; యూదా 18
17. స్వార్థము మరియు సుఖానుభవము అధికమగును **- 2 తిమోతి 3:2,4**
18. కొందరు అబద్ధికులు వేషధారణతో మోసపుచ్చెదరు. **- 1 తిమోతి 4:1-2**
19. డబ్బులకొరకు దేవుని సేవ చేసెదరు
 - 2 పేతురు 2:3
20. విగ్రహములను, దయ్యములను ఆరాధించెదరు **- ప్రకటన 9:20; 13:11-14**
21. క్రీస్తు విరోధులు మరియు అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపుచ్చెదరు
 - మత్తయి 24:5,11; 2 పేతురు 2:1,2
22. మనుష్యులు నెమ్మదిగా ఉన్నది (దేవుని రాకడను గూర్చి) భయమేమియు లేదని చెప్పుదురు. **- 1 థెస్స॥ 5:1-3**

..... తరువాయి భాగం వచ్చే సంచికలో...

విద్యాకాలంలో చివర పరీక్షలు వస్తాయి కాని, జీవితకాలంలో ముందే పరీక్షలు వస్తాయి. - ఆస్కార్ వైల్డ్

పరిశుద్ధ గ్రంథము లో ప్రత్యేక లక్షణము లు కలిగిన మనుష్యులు !

లక్షణము	మనిషి పేరు	ప్రత్యేకత	ఆధారము
11. అతి వేగం కలవాడు	: అశాహేలు	- పరిశుద్ధ గ్రంథములో ఇతని గూర్చి "అడవిలేడియంత తేలికగా పరుగెత్తగలవాడు"	- 2 సమూ॥ 2:18
12. ప్రవక్తలలో గొప్పవాడు	: బాప్తిస్మమిచ్చు యోహాను	- ప్రభువైన యేసు క్రీస్తుకు ముందుగా నడచిన బాప్తిస్మమిచ్చు యోహాను	- మత్తయి 11:11
13. అపరాధులలో ముఖ్యుడు	: ఇస్కరియోతు యూదా	- ఇతడు రక్షకుని 30 వెండి నాణెముల కొరకు అమ్మి నమ్మకద్రోహము చేసెను	- మత్తయి 27:3-5
14. మిక్కిలి సౌందర్యవతి	: ఎస్తేరు	- యూదా రాణియైన ఆమె తన స్వజనులు నాశనము కాకుండా రక్షించగలిగింది	- ఎస్తేరు 2:7

హలో! మరి నీ ప్రత్యేక లక్షణమేమిటో పరీక్షించుకో ...

యాజకులు వేరే ఇంకా ఉన్నారా ?

గత సంచిక తరువాయి ...

ఇతని (యేసుక్రీస్తు) ఆధిక్యతలు ?

1. ఇతడు తన కొరకు ముందుగా బలులు అర్పించుకొనవలసిన వాడు కాదు,
2. మాటిమాటికి బలులు అర్పించువాడు కాదు, హెబ్రీ॥ 7:28
3. బలహీన జీవుల రక్తమును తీసికొని అర్పింపలేదు కాని తన స్వంత పరిశుద్ధ రక్తమును తీసికొని తెరలోపలికి ప్రవేశించినవాడు. హెబ్రీ॥ 9:12
4. ఇతడు అంతమొందువాడు కాదు, నిత్యము జీవించువాడు.
5. ఇతడే నిజమైన మధ్యవర్తి, 1 తిమోతి 2:5
6. ఇతడు తెర వెలుపల ప్రజలను నిలువబెట్టినవాడు కాదు, ఎఫెస్సీ॥ 2:18
7. తన శరీరమను తెర చించి, సన్నిధిలో తెరను చించాడు, పరిశుద్ధ స్థలములో మనలను కూర్చుండబెట్టాడు, ప్రస్తుతము మనము బయటివారము కాదు.

అందుకే (ఆయన మరణించిన వేళ)

గర్భాలయములో తెర చినిగిందా ?

అవును, మానవుడు మధ్యవర్తిని ఆశ్రయించనవసరం లేదు, కేవలం మనకు ప్రధాన యాజకునిగా వచ్చిన యేసుక్రీస్తును విశ్వసించి ఆయనయందు జీవిస్తే చాలు ఆయన సహవాసం పొందినవాడు అవుతాడు.

మరి యాజకత్వం అంతమొందినదా ?

ఈ విషయం బహు మర్మమైనది, ఇందును గూర్చిన సత్యం నేడు అనేక సంఘాలు గుర్తించ లేకపోవటం చాలా విచారం.

ఉదాహరణకు ఒక విషయం :

ఒకానొక సందర్భములో ఒక విశ్వాసి నా యొద్దకు వచ్చి తన బాధలు చెప్పుకొంటూ ఉన్నాడు, తన గోడు నేను వింటూ అతనిని పరిశీలిస్తున్నాను, వాస్తవానికి ఈ విషయం చాలా సున్నితంగా మీకు అనిపించవచ్చు, కాని దీని విషయం మీరు పూర్తిగా శ్రద్ధగా గమనించండి. ఆ వ్యక్తి అంతా చెప్పిన తర్వాత నాతో, అయ్యా! మీరు ఈ విషయం ప్రార్థించండి అన్నాడు. నేను అడిగాను, మరి నీవు ప్రార్థన చేయవా? నా ప్రశ్నకు అతని సమాధానం ఎంతో బాధ కలిగించింది, అయ్యా! మీరు యాజకులు కదా మాబోటి వారి కంటె మీ ప్రార్థన బలంగా ఉంటుంది కదా? మేము మొర్రపెట్టినా దేవుడు వింటాడా? అన్నాడు. నేను చాలా విచారించాను. నేను అతనికి సత్యం చెప్పటానికి చాలా ప్రయత్నించాను.

1. పేతురు 2:9 లో ఇలా వ్రాయబడి ఉంది. మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలచినవాని గుణాతిశయమును ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును రాజులైన యాజక సమూహమును పరిశుద్ధజనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు. మనమంతా యాజక సమూహమై యున్నాము అని అతనికి వివరించుటకు నాకు చాలా సమయం అవసరమొచ్చింది. నిజమునకు దేవునికి కొందరితోనే సంబంధము ఉంది, వారి మీద ఆధారపడాలి అని నేడు నేర్పిస్తున్న అనేకమంది సేవకులు యాజకులు నేడు ఎందరులేరు?

- **పాస్టర్ రాజా బాబు**, డైరెక్టర్
గ్రేస్ గాస్పల్ టి.వి.ఛానల్, మచిలీపట్నం.

తరువాయి భాగం వచ్చే సంచికలో...

పాఠకులతో ఒక మాట : సాంకేతిక లోపాల వలన గత సంచిక (కొందరికి) అందించలేకపోయినందులకు చింతిస్తున్నాము.

పదవి విరమణ శుభాకాంక్షలు



విశాఖపట్నం, న్యూస్‌లింక్ :- ప్రభువు కృప వలన కడారి. విజయ కుమార్ గారు హిందుస్థాన్ షిప్ యార్డ్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంటులో జాయిన్ అయ్యి నాటి నుండి 31/05/2015 వరకు దిగ్విజయముగా తన వృత్తిని కొనసాగించి రిటైర్డ్ అయ్యారు.

ఒక ప్రక్క తన వృత్తిలో యధార్ధముగా కొనసాగుతూ మరో ప్రక్క తన తోటి క్రైస్తవ ఉద్యోగులకు ఎంతో ఆశీర్వాదకరముగా నిలిచారు. తన తోటి ఉద్యోగులందరిని ఒకచోట సమకూర్చి, వారిని వాక్యముతో ఐక్యపరచి ఒక ప్రేయర్‌సెల్‌ను స్థాపించారు. ప్రతి రోజు నియమిత సమయములో అందరిని ఆ స్థలములో సమకూర్చి ప్రార్థనలు, ఆరాధనలతో పాటు దేవుని వాక్యాన్ని పొందుకునేవారు. దేవుని మహిమపరుస్తూ దైవవాక్యముతో అలనాటి అపోస్తలుల వలె ఆత్మీయ అభివృద్ధి బాటలో నడిపించేవారు. ఈ విధముగా క్రైస్తవ మరియు క్రైస్తవేత్తర ఉద్యోగులకు దైవజ్ఞానముతో నింపబడిన మాదిరి గల గొప్ప నాయకుడిగా మంచి పేరు పొందారు. "వెండి బంగారములు సంపాదించుట కంటే మంచి పేరు సంపాదించుట మేలు".

ఈయన విశాఖపట్టణం లో గల ఆంధ్ర బాప్టిస్టు చర్చ్‌లో సంఘ సభ్యునిగా కొనసాగుతూ సంఘములో కూడా కీలకపాత్ర పోషించడం విశేషం. సంఘ సభ్యులను కూడా ప్రోత్సహించి సువార్త అందని ప్రాంతాలకు వెళ్ళి సువార్తనందించడం. పలు అనాధ ఆశ్రమాలకు, విధవరాండ్ర, వృద్ధుల ఆశ్రమాలకు వెళ్ళి ఫ్రూట్స్, బిస్కెట్స్, బెడ్‌షీట్స్, చీరలు, టవల్స్ వంటివి అందించి వారి అవసరతలు తీర్చి, తద్వారా ప్రభువుని మహిమపరచడం వీరికి వాడుక.

అదే తరుణములో గత క్రిస్మస్‌కు **J.C.HOME** లో ఉన్న సమారు 20 మంది అనాధ పిల్లలకు సూట్ డ్రెస్‌లు బహుకరించారు. దీనితో పిల్లలు మరియు ఎంతో సంతోషించి, ఆనందించారు. యాజమాన్యము వారిని బట్టి ప్రభువును స్తుతించారు. ఎడిటర్ జీవన్ గారు వారి సేవా కార్యకలాపాలను బట్టి నేడు దినాలలో క్రైస్తవ లోకానికి ఈయన చూపిన మాదిరి అభినందనీయమని కొనియాడారు. దేవుడు రానున్న కాలములో, దేవుడు వీరిని బహుగా వాడుకొనులాగున ప్రార్థిద్దాం.

--- ooo ---

నా(దేవుని) మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థములు భుజించుడి - యెషయా 55:2

అల్ఫా ఓమెగా
కేటరింగ్ & కుకింగ్
అతి తక్కువ ధరకు కేటరింగ్ చేయబడును
ప్రొ॥. ఎఫ్రాయిమ్, 9704569906
డో.నెం: 23-8 27, సింహగిరి కాలని, గాజువాక -26.

కృతజ్ఞతలు

ప్రభువునందు క్రీస్తు కృపలో మీకందరికి కృతజ్ఞతలు తెలుపుకొను చున్నాను. గత మాస పత్రిక అందాల రూపకల్పనకు రాత్రింబవళ్ళు కష్టించిన మా ప్రియ మిత్రులు, పరిచర్యలో జతపనివారునైన మన **R.C.F.** పత్రిక రూపకల్పనాకారులు బ్రదర్ గారికి, అలాగే యాడ్స్ మరియు ఆర్టికల్స్ అందించిన సంఘాల వారికి, సంఘ పెద్దలకు మరియు దైవజనులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొనుచూ... ఇకపై కూడా మీ అమూల్యమైన సహాయ సహకారాలను అందించి పత్రికా పరిచర్యాభివృద్ధికి సహకరించగలరని, మీ అనుదిన ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొనగలరని ఆశీస్తూ... - కృతజ్ఞతలతో **మీ ఎడిటర్**

క్రీస్తు మనస్సు కలిగినవాడే ఇతరుల మనస్సులను సులువుగా అర్థం చేసుకోగల్గుతారు. - ఎడిటర్

ప్రార్థించండి! Please PRAY! ప్లీజ్

బేతేల్ ప్రేయర్ మందిర్ (చర్చి)

యొక్క అవసరతలు కొరకు ప్రార్థించండి

- నూతన ఆత్మల నింపుదల
- సౌండ్ సిస్టమ్
- మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ (కీబోర్డ్, జాజ్, పేడ్స్, గిటార్ మొ॥)
- మేట్స్, చైర్స్, ప్రొజక్టర్ & జనరేటర్

కొరకు మీ అనుదిన వ్యక్తిగత ప్రార్థనలో జ్ఞాపకము చేసుకోగలరని మనవి.

ఈ స్థలమందు చేయబడు ప్రార్థనపై ఆయన (యేసు) కనుదృష్టి నిలిచియుండును.

బేతేల్ చర్చ్ BETHEL CHURCH

ప్రతి ఆదివారం
సండేస్కూల్ - ఉ॥ 7 - 8
ఆరాధన - ఉ॥ 8 - 10.30
యవ్వనస్తుల కూడిక - సా॥ 4 - 6

ప్రతి శుక్రవారం
స్త్రీల ఉపవాస ప్రార్థన
ఉ॥ 10 - 12.30

ప్రతి నెలా మొదటి ఆదివారం ప్రభుబల్ల కార్యక్రమము. ప్రతి నెలా ఆఖరి రోజు రాత్రి 9 గం॥లకు ఆల్‌నైట్ ప్రేయర్

మీ ప్రార్థనా అవసరతల కొరకు / పర్సనల్ కౌన్సిలింగ్ కొరకు
పాస్టర్. జీవన్ గారిని సంప్రదించండి : 9396235152, 8885183338

మా చిరునామా : రాజీవ్ కాలని, చర్చ్ రోడ్, మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, మల్కాపురం, విశాఖపట్నం.

మీ కోసం ఈ అవకాశం

మీ సంస్థల, సంఘాల, వ్యాపార వార్షికోత్సవములు, అలాగే మీ కుటుంబములో జరిగే పుట్టినరోజు, పెళ్ళిరోజు, వార్షికోత్సవములు వంటి శుభ సంతోషాలను మీ స్నేహితులు, మీ శ్రేయోభిలాషులతో, అలాగే క్రైస్తవ లోకముతో పంచుకొనుటకు మీ కొరకు సిద్ధముగా మన **R.C.F.** అందరికి అందుబాటు ధరలలో ఉంది.

బ్లాక్ & వైట్ :

చిన్న స్పెషల్ సైజ్	: రూ.500/-	ఆఫ్ పేజి	: రూ.4000/-
క్వాటర్ ఆఫ్ పేజి	: రూ.1000/-	ఫుల్ పేజి	: రూ.8000/-
క్వాటర్ పేజి	: రూ.2000/-		

ఈ పత్రికనందు ప్రకటన రేట్ల వివరాలు :

కలర్

స్పెషల్ సైజ్	: రూ.1000/-
క్వాటర్ ఆఫ్ పేజి	: రూ.2000/-
క్వాటర్ పేజి	: రూ.4000/-
ఆఫ్ పేజి	: రూ.8000/-
ఫుల్ పేజి	: రూ.16000/-

ఆఖరి పేజి	: 25% ఎక్స్‌ట్రా
మొదటి పేజి	: 50% ఎక్స్‌ట్రా

For More Details : **DANNY,**
9542786220, 9581640800

HAPPY BIRTHDAY!
Master M. Praneeth

అమ్మ : యమ్. రక్షణ
నాన్న : యమ్. దానియేల్
మామయ్య : సి.హెచ్.సురేష్
బాబాయ్ : యమ్. రాజు
అత్త : టి.సంధ్య
అమ్మమ్మ : పాపమ్మ, తాతయ్య : రాము
నానమ్మ : మాణిక్యం, తాతయ్య : సూరిబాబు
బావ : టి.వినయ్ (బాబి)
పిన్ని : టి.కీర్తన

ఈ పత్రికను FACEBOOK లో కూడా చదువవచ్చు
FACEBOOK ID : nageswararao.jeevan

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి"

మంత్లి న్యూస్ పేపర్

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" అనే
ఈ మంత్లి న్యూస్ పేపర్
మీకు నచ్చితే! నచ్చినవి - అందరికి చెప్పండి,
నచ్చకపోతే! నచ్చనివి - మాకే చెప్పండి.
ఈ పత్రిక ప్రతి నెల పోస్టు ద్వారా పొందుటకు....
క్రింది విధానములో సంప్రదించగలరు.

ఎస్.ఎమ్.ఎస్ : 9396235152, **ఫోన్ :** 9542786220,
ఈ మెయిల్ : rcf2011mnm@gmail.com,
ఫేస్‌బుక్ : navajeevan.kumar.1
అతి త్వరలో **వెబ్‌సైట్** ద్వారా కూడా పొందవచ్చు

ఈ పత్రికను పొందగోనువారు సంవత్సరానికి కేవలం **రూ.200/-** చెల్లిస్తే చాలు.
ఆ మనీ పేపర్ ఖర్చుకు పోగా మిగిలినది జె.సి.హోమ్‌లో అనాధ పిల్లల పోషణార్థమై ఖర్చు చేయబడుతుంది.
Online A/c : **30612852471**, S.Nageswara Rao, S.B.I., B.H.P.V. Branch, VSP.

HEAD OFFICE : # 8-11-23, Beside Latha Hospital,
Old Gajuwaka, Visakhapatnam-26, AP.
BRANCH OFFICE : P.O.Box No : 1130, Malkapuram, VSP-11.

RAJ

SOUNDS, MIC & LIGHTING

మా వద్ద
- మ్యూజిక్ టీమ్
- గాస్పల్ సింగర్స్
- సౌండ్ సిస్టమ్ సౌకర్యం కలదు

బ్రదర్. **డేవిడ్ రాజు**
9948855577
9618855577

Kanithi Road, Near. Ratna
vari vantillu, Gajuwaka,
Visakhapatnam-26

కోపమును అదుపులో పెట్టుకోవడం మంచిదే, కోపము రాకుండా చూసుకోవడం ఇంకా మంచిది.
- ట్రూమన్ ఎడ్వర్డ్స్

RNI -AP TEL/2013/48347

గమనిక : సేవకుల ఆర్టికల్ కొనసాగింపు 6వ పేజిలో చూడగలరు.....

హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు

జె.సి.హోమ్ 5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

జె.సి.హోమ్ పిల్లలు దత్తత సౌకర్యం

2009 జూన్ 14న నిరాధార స్థితిలో 5గురు పిల్లలతో ప్రారంభించి నేడు సుమారు 30మంది అనాధ పిల్లలను పెంచి పోషించుటకు ప్రభువు కృప చూపిస్తున్నారు.

J.C.HOME అనే అనాధ పిల్లల ఆశ్రమములో విద్యాబుద్ధులతో పాటు, క్రీస్తు శిక్షణ, రక్షణలో పెంచి పోషించబడుచున్న పిల్లలను మీరు దత్తత తీసుకోవచ్చు.

దత్తత విధానం :

J.C.HOME లో ఉన్న విద్యార్థులలో మీకు నచ్చిన విద్యార్థిని సెలెక్ట్ చేసుకోవచ్చు. ఆ బాబు/పాప కు మిమ్మును పేరెంట్‌గా పరిచయం చేస్తాము. ఆపై వారికి పేరెంట్‌గా కొనసాగవచ్చు.

(అనాధ ఆశ్రమములోని పిల్లలు)

దత్తత పొందితే...

- ✤ స్కూల్ రీ ఓపెనింగ్ టైమ్‌లో పిల్లలకు కావలసిన స్కూల్ యూనిఫామ్, షూష్, బుక్స్, బ్యాగ్స్ మీ చేతులపై స్వయముగా అందించవచ్చు.
- ✤ అలాగే స్కూల్ ఫీజును చెల్లించవచ్చు.
- ✤ వారి పుట్టినరోజు నాడు డ్రెస్, కేక్, చాక్లెట్స్, ఫుడ్ వంటివి అందించి మీరే సెలబ్రేట్ చేసి వారిని సంతోషపరచవచ్చు.
- ✤ వారికి నెలకు సరిపడ వస్తువులు (ఉదా : బాత్ & వాషింగ్ సోప్స్, సర్ఫ్, ఆయిల్, పేస్ట్, & స్నాక్స్ మొ॥) ప్రతి నెల 3వ శనివారం వారికి అందించి, అలాగే వారితో కలిసి ఆటా పాటలతో ఆనందించవచ్చు.

* షరతులు వర్తిస్తాయి

కడారి. విజయ కుమార్ గారు
హిందుస్థాన్ షిప్‌యార్డ్, విశాఖపట్టణం.

మాకత్యంత ప్రియమైన విజయ కుమార్ గారు తన వృత్తిని దిగ్విజయముగా ముగించుకొని పదవీ విరమణ చేసిన శుభ సందర్భాన్న వారికి ఇవియే మా

పదవి విరమణ శుభాకాంక్షలు.

J.C.HOME
పిల్లలు

EDITOR
జీవన్

ఎస్.**చంటి** గారు
హిందుస్థాన్ షిప్‌యార్డ్,
విశాఖపట్టణం.

దయతో ప్రార్థించండి! వీలైతే సహకరించండి!!

పిల్లల నిత్య అవసరములు : రైస్, ఆయిల్, పప్పులు, కూరగాయలు, గ్రుడ్లు, చికెన్, స్నాక్స్ మొ॥

గమనిక : మీరందించే సహాయం ధన రూపేనా కాక వస్తు రూపేనా, అలాగే మీకిష్టమైన ఏ వస్తువులైనా సరే మీరే స్వయంగా మీ చేతుల మీదుగానే అందించవచ్చు.

ప్రస్తుత అవసరతలు : స్కూల్ బ్యాగ్స్ . టెక్ట్స బుక్స్ , నోట్ బుక్స్ , షూష్ , స్టేషనరీ మరియు స్కూల్ ఫీజులు అందించవచ్చు.

S. Nageswara Rao, A/c. No: 3061 2852 471, S.B.I, B.H.P.V Branch, Visakhapatnam.

జీసస్ కంఫర్ట్ హోమ్

అడ్రస్ : మల్కాపురం పోలీస్ స్టేషన్
వెనుక, ఎ.కె.సి కాలని,మల్కాపురం.

9396235152
9542786220

అద్దములో మన ముఖము కనబడుతుంది, ముఖములో మన బుద్ధి కనబడుతుంది. - రేంబ్లింగ్

Printed, Published, Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital , Heaven way Road,
Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Ph : 9396235152. Printing : SRI NEW TEC PRINT NEEDS.